క్లుప్తంగా

శ్రీముఖలింగేశ్వరుడిని దర్శించుకున్న ట్రైనీ కలెక్టర్



ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్రమీనా కుటుంబ సభ్యులకు ఆలయ శిఖర దర్శనం చేయిస్తున్న అర్చకులు

జలుమూరు: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగంలో వెలిసిన మధుకేశ్వరుడిని ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా కుటుంబ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆలయ చరిత్ర, గోలెం కథతోపాటు ఆలయ శిఖర దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

156 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు జానకిరామయ్య

కొత్తూరు: మండలంలోని కురిగాం పీహెచ్‌సీ పరిధి కురిగాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకంలో భాగంగా 156 మంది విద్యార్థులకు కంటి పరీక్షలను స్థానిక ఆప్తాలమిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకిరామయ్య నిర్వహించారు. తొమ్మిది మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించినట్లు జానకిరామయ్య తెలిపారు. వీరికి జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తామన్నారు. ఇతర సాధారణ వ్యాధులున్న 27 మంది విద్యార్థులకు హెచ్ఎం బీవీ రమణ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడి మృతి



దివ్వల లక్ష్మీనారాయణ (ఫైల్)

సారవకోట: మండలంలోని శివరాంపురం గ్రామానికి చెందిన గిరిజన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దివ్వల లక్ష్మీనారాయణ (53) సోమవారం విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారన్నారు. మంగళవారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈయనకు భార్య సరోజిని, ఇద్దరు కుమారులు ఉన్నారు.

అనుమతులు తప్పనిసరి



ఎస్ఐ ఎం.ఎ.అహమ్మద్

కొత్తూరు: వినాయక విగ్రహాల నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్ఐ మహమ్మద్ అజాద్ అహమ్మద్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఉత్సవాల వద్ద మైక్‌కు అనుమతి తీసుకోవాలన్నారు. సౌండ్ విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతీ మండపాన్ని సచివాలయం మహిళా పోలీస్‌తోపాటు పోలీస్ స్టేషన్ నుంచి పోలీస్‌లు ప్రతి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. నిమజ్జన సమయంలో ప్రశాంతంగా తీరువీధి నిర్వహించాలన్నారు. నిమజ్జన సమయంలో చిన్నారులు, వృద్ధులను దూరంగా ఉంచాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎల్.ఎన్.పేట: మండలంలోని రావిచెంద్రి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలకు బుధవారం అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ డీఈ జి.ప్రసాదరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయటం జరుగుతుందన్నారు. మండల కేంద్రం నుంచి బొర్రంపేట వరకు రహదారి దాటే ప్రదేశాల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

19 మంది విద్యార్థులకు ఉపకారవేతనాలు



ఉపకార వేతనాలు, స్టడీ మెంటీరియల్‌తో విద్యార్థులు

సరుబుజ్జిలి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు జవహర్ నవోదయ విద్యాలయం సమితి నుంచి విజ్ఞానజ్యోతి పథకం ద్వారా ఎంపీసీ, బైపీసీ గ్రూపులకు చెందిన 19 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి నెలకు రూ.1000 చొప్పున 5 నెలలు వారి ఖాతాలకు జమ చేయనున్నారు. ఈ మేరకు వెన్నెలవలస జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ డి.పరశురామయ్య మంగళవార తెలిపారు. విద్యార్థులకు సరుబుజ్జిలి కళాశాల ప్రిన్సిపాల్ భూషణరావు అభినందనలు తెలిపారు.

గణేశ్ మహరాజ్‌కీ జై

వాడవాడలా వినాయక చవితి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభయ్యాయి. ఏ వీధిలో చూసినా ధగధగలాడే విద్యుత్‌కాంతుల నడుమ గణనాథుని మండపాలు మెరిసిపోతున్నాయి. ప్రత్యేక ఆకృతులు, అలంకరణల్లో కొలువైన గణేశ్ విగ్రహాలను చూసి భక్తులు తరిస్తున్నారు. విశేష పూజలు చేస్తూ, తమపై కరుణా కటాక్షాలు చూపాలని వేడుకుంటున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. –సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినాయకునికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



నరసన్నపేట: మఠం వీధిలో వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసీ కృష్ణచైతన్య



బూర్జ: బూర్జలో గణపతికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ఆమదాలవలస రూరల్: శ్రీనివాసాచార్యులపేటలో గణపతికి పూజలు చేస్తున్న భక్తులు



నరసన్నపేట: కొత్తవీధిలో గణపతికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు




సారవకోట: బ్రహ్మణ, కర్ణం వీధిలో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహం



పాతపట్నం: మండల కేంద్రంలోని నాగవంశం వీధిలో గరుడ వాహనంపై వినాయకుడు



ఆమదాలవలస: మెట్టక్కివలసలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పూజల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రమేష్‌కుమార్, అజంతాకుమారి



హిరమండలం: కైవాడ వీధిలో ఏర్పాటు చేసిన పంచముఖ వినాయకుడు



జలుమూరు: శ్రీముఖలింగంలో సాక్షి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



ఎల్.ఎన్.పేట: తురకపేటలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం



సరుబుజ్జిలి: కూనజమ్మన్నపేటలో గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



గంగన్నపేటలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. అందవరం పంచాయతీ పరిధి జోగులపేట, గంగన్నపేట గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ ఫలాలు అందుతున్న తీరును అడిగి తెలుసు కున్నారు. మళ్లీ జగనన్నను దీవించాలని కోరారు. గ్రామంలో తాగునీటి సదుపాయం, కాలవల, రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేను సర్పంచ్ సుధారాణి, ఎంపీటీసీ శంకుతల విన్నవించారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి గడపగడపకు నిధులతో పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. పింఛన్ మంజూరు చేయాలని చల్ల అప్పన్న కోరారు. కృష్ణదాస్ స్పందించి సదరం ద్వారా దివ్యాంగ ధ్రువపత్రం ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు. పాఠశాల శిథిలావస్థలో ఉందని మరమ్మతులు చేయాలని, తోవ ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు ఎస్.రామచంద్రరరావు, యువత కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి ఎంపీడీఓతో మాట్లాడారు. అవసరమైన నిధులు మంజూరుకు ఇంజినీరింగ్ అధికారులతో అంచనాలు రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రేగాన శ్యామ్, తివిటి నాయుడు, ఆదిబాబు, నడుపూరి గోవిందరావు, పిట్ట ప్రసాద్, కొండయ్య, బి.సోమేశ్వరరావు, పార్టీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు ఎం.కనుసు సీతారాం, అల్లాడ సొసైటీ అధ్యక్షుడు శ్యామలరావు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, వెలమల అసిరినాయుడు, త్రినాథరావు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: పనుల వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని మొదుగువలస పునరావాస కాలనీ వద్ద జల్ జీవన్ మిషన్ పనులను మంగళవారం పరిశీలించారు. మండలంలో జల్ జీవన్ మిషన్ పనుల కోసం ప్రభుత్వం రూ.3.50 కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. ఈ నిధులతో 22 గ్రామాలకు ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఎల్.ఎన్.పేట మండలంలో 27.35 కిలో మీటర్ల దూరం పైపులైన్ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, పెనుమజ్జి విష్ణుమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, పార్టీ నాయకులు తొత్తడి మురళీకృష్ణ, రెడ్డి లక్ష్మణరావు, ముద్దాడ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యం

హిరమండలం: పాతపట్నం నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా చూడడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. హిరమండలం మండలంలో 39 గ్రామాలకు జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయిలు నిర్మిస్తున్నామన్నారు. అవలంగి గ్రామం వద్ద చేపడుతున్న పనులు, మెటీరియల్‌ను మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతిని సంబంధిత అధికారులకు అడిగి తెలుసుకున్నారు. మండలంలో సుమారు రూ.4.15 కోట్లతో 39 గ్రామాల్లో 42 బోర్ల ద్వారా ఇంటింటికీ కుళాయిలను వీలైనంత త్వరగా ఏర్పాటు చేసి స్వచ్ఛ జలాలను అందిస్తామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మధుసూదనరావు, జేఈ సాగర్, స్థానిక సర్పంచ్ పి.పల్లవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, వి.చిన్నారావు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యాని పెద్దపీట..

పాతపట్నం: ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్‌కు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం స్థానిక సీహెచ్‌సీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సీహెచ్‌సీ సూపరింటెండెంట్ ఎస్.కృష్ణారావు, ఏపీఎన్‌జీఓ అధ్యక్షుడు రామారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

పొందూరు: గుంటూరు జిల్లాలో గల నాగార్జున యూనివర్సిటీలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని లోలుగు కేజీబీవీ, పిల్లలవలస హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. షాట్‌పుట్ పోటీల్లో అండర్–14 విభాగంలో కె.జానకి, అండర్–16 విభాగంలో ఎం.ద్రాక్ష లోలుగు కేజీబీవీ నుంచి ఎంపికయ్యారు. హ్యాండ్‌బాల్ పోటీల్లో అండర్–14 విభాగం నుంచి యామిని, తనూజ, మాధురి, బాలుర విభాగంలో చైతన్య, సోమశేఖర్, అండర్–17లో ప్రియమణి, అఖిల, మాధురి, బాలురలో సతీష్‌కుమార్ పిల్లలవలస హైస్కూల్ నుంచి ఎంపికయ్యారు.

తులసికి ప్రథమ స్థానం..

బూర్జ: మండలంలోని కేకేరాజపురం హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని సలాదుల తులసి జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ రేస్ వాక్‌లో ప్రథమ స్థానం సాధించినట్లు హెచ్ఎం వై.మాలతి తెలిపారు. శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో ఈ నెల 9వ తేదీన జరిగిన అథ్లెటిక్స్‌లో ప్రథమ స్థానం సాధించింది. ఈ నెల 23 నుంచి 25 వరకు గుంటూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. తులసిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, గృహ నిర్మాణ శాఖ పీడీ గణపతిరావు



గృహ నిర్మాణశాఖపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పీడీ గణపతిరావు

సారవకోట: మండలంలో జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ పీడీ నక్క గణపతిరావు సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, గృహ నిర్మాణ శాఖ సిబ్బందికి ఆదేశించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఆధ్వర్యంలో గృహ నిర్మాణాలపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. సారవకోట మండలం ఐటీడీఏ పరిధిలో ఉండటంతో ఇళ్ల మంజూరు ఆలస్యమైందని, దీనిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి మంజూరు చేయించారన్నారు. మండలంలో 24 లే అవుట్లలో 382 గృహాలు మంజూరు చేశామని, ఇప్పటి వరకు 63 ఇళ్ల నిర్మాణాలు మాత్రమే చేపట్టారని, మిగిలినవి త్వరితగతిన ప్రారంభమైయ్యేలా చూడాలన్నారు. అలాగే పీఎం జీవై పథకం కింద 324 ఇళ్లు మంజూరయ్యాయని, ఇవి కూడా పూర్తిస్థాయిలో ప్రారంభించలేదన్నారు. 1126 గృహాలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపించామన్నారు. రామకృష్ణాపురం సచివాలయ పరిధిలో గృహ నిర్మాణాలు పురోగతి ఏ మాత్రం బాగులేదని, ఇలాగైతే చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు.

ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలి..

సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని గృహ నిర్మాణాలు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. గృహ నిర్మాణాలపై ప్రభుత్వం ఎంతో శ్రద్ధ చూపిస్తుంటే స్థానికంగా ఉన్న సమస్యలతో మండలంలో పురోగతి కనిపించడం లేదన్నారు. అధికారులు కొన్ని విషయాలలో సానుకూల దృక్పథంతో ఉండాలని, చిన్న, చిన్న కారణాలు చూపించి పెండింగ్ పెట్టవద్దన్నారు. 15 లే అవుట్లలో తాగునీటి సదుపాయం కోసం రూ.51 లక్షలు మంజూరయ్యాయని పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు. 15 రోజులలో మరో సమీక్ష నిర్వహించనున్నామని, అప్పటికి గృహ నిర్మాణాలలో పురోగతి లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డీఈ అప్పారావు, ఎంపీడీఓ ఆర్.రాంబాబు, తహసీల్దార్ హనుమంతరావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, పార్టీ నాయకులు నక్క తులసీదాస్, బొంగు కొండయ్య పాల్గొన్నారు.

ఫిష్ ఆంధ్ర ఔట్‌లెట్ల ప్రారంభం



సుసరాంలో ఫిష్ ఆంధ్ర మినీ వెండింగ్ సెంటర్‌ను ప్రారంభించిన ధర్మాన కృష్ణచైతన్య

పోలాకి: మండలంలోని పలుచోట్ల ఫిష్ ఆంధ్ర రిటైల్ ఔట్‌లెట్ (మినీ ఫిష్ వెండింగ్ యూనిట్)లను జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య మంగళవారం ప్రారంభించారు. జడూరు, సుసరాం, ప్రియాగ్రహారం, బెలమర, రాజపురం, సత్రవు పేటలలో రిటైల్ దుకాణాల్లో లబ్ధిదారులకు రాయితీపై ప్రభుత్వం అందజేసిన ఇన్‌పుట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు మాట్లాడుతూ నాణ్యమైన చేపలు, మాంసం అందించటంతోపాటు మత్స్య సంపదకు డిమాండ్ చేకూర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. యువత ముందుకు వస్తే 40 శాతం రాయితీతోపాటు డీసీసీబీ ద్వారా రుణాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు, పార్టీ నాయకులు చింతు సింహాచలం, రెంటికోట త్రినాధరావు, చింతాడ వెంకటరావు, బెవర నూకరాజు, బెండి శ్రీనివాసరావు, దుంపల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

బద్రి పంచాయతీ అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: బద్రి పంచాయతీ అభివృద్ధికి అన్ని చర్యలూ తీసుకుంటామని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. బద్రి పంచాయతీలో సర్పంచ్‌గా ఇటీవల ఎన్నికైన బొమ్మాళి అసిరమ్మకు గ్రామస్తులు మంగళవారం ఆత్మీయ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గడపగడపకు మన ప్రభుత్వం పూర్తి కావడంతో సచివాలయానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఆ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. అలాగే ఇతర సమస్యలను దశల వారీగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సర్పంచ్ బాడాన కృష్ణరావు, పార్టీ నాయకులు మెండ సూర్యనారాయణ, సుందరరావు, మోహనరావు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణనాయుడు మృతి పార్టీకి తీరనిలోటు



బాలకృష్ణనాయుడు కుమారుడు వేణుగోపాల్‌కు ధైర్యం చెబుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, అంపలాం మాజీ సర్పంచ్ నల్లాన శ్రీధర్‌బాలకృష్ణనాయుడు మృతి పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అంపలాంలోని బాలకృష్ణనాయుడు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కృష్ణదాస్ మంగళవారం పరామర్శించారు. తమ కుటుంబం రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి పోలాకి మండలంలో పెద్దదిక్కుగా ఉండి ఆదర్శవంతమైన రాజకీయాలు చేశారని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా దశాబ్ద కాలం సేవలందించిన బాలకృష్ణనాయుడు వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం తరువాత పార్టీలో చేరారన్నారు. బాలకృష్ణనాయుడు కుమారుడు వేణుగోపాల్‌కు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, ధర్మాన రాందాస్, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కల్లేపల్లి లక్ష్మణరావు, యువజన విభాగం అధ్యక్షుడు రెంటికోట త్రినాధరావు, సర్పంచ్‌లు బంకా చక్రధర్, కణితి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే సక్రమంగా చేపట్టాలి

సరుబుజ్జిలి: జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలు సక్రమంగా చేపట్టాలని మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ తెలిపారు. పురుషోత్తపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సిబ్బంది, గ్రామ వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ పీవీ మురళీమోహన్‌కుమార్, ఉప సర్పంచ్ పైడి నర్సింహప్పారావు, వైద్యాధికారులు జ్యోతిర్మయి, సోనియా పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com